హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాల-లో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. పస్కా పండుగ . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలు నెరవేరు సమయం వచ్చింది. అబ్రాహాము సంతానము ఐగుప్తు దేశములో అధికంగా విస్తరించింది. దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశానికి ఇశ్రాయేలీయులు తిరిగి వెళ్ళవలసిన సమయం వచ్చింది. ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు ఇశ్రాయేలీయులు చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరమైనది.

ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోను అడగడం ద్వారా మన పాఠములు ప్రారంభమై మోషే మరణముతో పూర్తి అవుతాయి. మోషే జీవితంలోని 40 సంవత్సరములు ఇందులో చాలా విపులంగా గా వివరించబడ్డాయి. ఈ విషయాలన్నీ మోషేచేత వ్రాయబడ్డాయి.

ఐగుప్తు దేశం మీద పది తెగుళ్ళు, ఎర్ర సముద్రమును పాయలుగా చేయుట, మన్నా కురిపించుట, బండలో నుండి నీరు పంపుట వీటన్నింటిలో దేవుడు వారికి తోడుగా ఉండి నడిపించాడు అని మనము గ్రహించవచ్చు.

ఏ విధముగా జీవించాలి అనే విషయాన్ని దేవుడు పది ఆజ్ఞల ద్వారా మోషేకు వివరించాడు. కాని ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను అనేకమార్లు అతిక్రమిస్తూ, ప్రభువును విశ్వసించని వారుగా ఉన్నారు. వారి అవిధేయత వలన 40 సంవత్సరములు వారు అరణ్యములోనే తిరుగులాడ వలసి వచ్చింది. మోషే తన మరణానికి ముందు కూడా ప్రభువుకు విధేయులుగా ఉండమని ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. మోషే మంచి నాయకుడు, కానీ కాదేషు దగ్గర చూపిన అవిధేయత వలన వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేకపోయాడు.

ఈ పాఠాలన్నింటిలో దేవుని స్వభావమును, ఆయన ఆజ్ఞలు కట్టడలు గురించి మనము తెలుసుకుంటాము.

* దేవుని నమ్మకత్వం - తన జనులకు చేసిన వాగ్దానములు నెరవేర్చుట (1వ పాఠము)
* దేవుని శక్తి - తెగుళ్ళు - ఎర్ర సముద్రమును దాటించుట (2, 4 పాఠములు)
* దేవుని ప్రేమ, వాత్సల్యము - అరణ్యములో అవసరములు తీర్చుట (5, 6 పాఠములు)
* దేవుని పరిశుద్ధత - సీనాయి పర్వతం (7, 8 పాఠములు)
* దేవుని కోపము - పాపమును శిక్షించుట (9, 10 పాఠములు)
* దేవుని దయ - పస్కా పండుగ, సర్పమును పైకి ఎత్తుట (3,11 పాఠములు)

ప్రభువు యొక్క అద్భుత కార్యాలను చూచే ఆధిక్యత ఇశ్రాయేలీయులకు దొరికింది. ఇశ్రాయేలీయులు ఇవన్నీ చూచి ప్రభువును ప్రేమించడానికి బదులుగా ఎంతగానో తిరగబడటం మనము చూస్తాము. మానవ హృదయము యొక్క చెడుతనము దీనిని బట్టి గ్రహించవచ్చు.దేవుడు మన యెడల చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా మనము ఎంతో విధేయులమై జీవించాలి అని పిల్లలకు నేర్పించాలి. దేవుని గురించి తెలిసి కూడా ఆయన నుండి దూరముగా వెళ్లడం ఎంతో భయంకరమైన విషయం.

# అధ్యాయము 2:   పస్కా పండుగ

నిర్గమ. 11 - 13; హెబ్రీ. 11: 28

**ఉద్దేశము**: మన పాపముల నుండి విడిపించబడుటకు ఉన్న ఏకైక మార్గం యేసుని విశ్వసించుట మాత్రమే అని బోధించుట.

**ముఖ్యాంశము**: కుటుంబముగా కారులో ప్రయాణం చేస్తూ మీరు ఎప్పుడైనా దారి తప్పిపోయారా? అలా తప్పిపోయినప్పుడు మీ తల్లిదండ్రులు కారు కిటికీలో నుండి దారి కోసం కనబడిన వారిని అడుగుతుంటారు. వారు చెప్పిన గుర్తులు జాగ్రత్తగా విని, వాటి ప్రకారం ప్రయాణించినప్పుడు మీ గమ్యాన్ని సరిగా చేరుకోగలరు. ఇశ్రాయేలీయులు దేవుడు చెప్పిన ఆజ్ఞలకు సూచనలకు లోబడి ఏ విధముగా నడుచుకున్నారో ఈ రోజు చూద్దాము.

**గతావారము**: ఫరో మీదికి, ఐగుప్తీయుల మీదికి దేవుడు పంపిన తొమ్మిది భయంకరమైన తెగుళ్లు గురించి గతవారం చూశాము. ప్రభువు తన ప్రజలైన ఇశ్రాయేలీయులను పంపుమని ఫరోకు ఎన్నోసార్లు చెప్పినప్పటికీ అతడు తన హృదయ కాఠిన్యాన్ని బట్టి వారిని పంపలేదు. ఈరోజు చివరి తెగులు గురించి తెలుసుకుందాం. ఈ పదవ తెగులు అత్యంత భయంకరమైనది కనుక ఐగుప్తీయులతో పాటు ఫరోకూడా ఇశ్రాయేలీయులను తమదేశం విడిచివెళ్ళి పోవలసినదిగా త్వరపెట్టాడు.

తొమ్మిది తెగుళ్ల తరువాత తనను మరెన్నడూ కలువవద్దు అని ఫరో మోషేకు ఆజ్ఞా పించాడు. ఫరో సన్నిధి నుండి వెళ్లకముందు మోషే పదియవ తెగులు గురించి హెచ్చరించి వెళ్ళిపోయాడు. ఐగుప్తులోని ప్రతి కుటుంబంలో తొలి సంతానం మరణిస్తారు అనేది ఆ పదవ తెగులు. వారు చెప్పిన తొమ్మిది తెగుళ్ళు తమ మీదకు వచ్చినప్పటికీ, పదవ తెగులు గురించి మోషే చెప్పిన మాటలు ఫరో నమ్మలేదు.

**దేవుని ప్రత్యేకమైన ఆజ్ఞలు సూచనలు**: తాను కలుగజేయబోవుచున్న పదవ తెగులు గురించి ప్రభువు మోషే అహరోనులకు వివరించాడు. అప్పుడు వారు ఫరో దగ్గరకు వెళ్ళి - "ఒక దినము మధ్యరాత్రి నేను ఐగుప్తు దేశం లోనికి బయలు వెళ్ళెదను. అప్పుడు సింహాసనం మీద కూర్చున్న ఫరో తొలి పిల్ల మొదలుకుని తిరుగలి విసరు దాసి తొలిపిల్ల వరకు ఐగుప్తు దేశమందలి తొలిపిల్లలందరు చచ్చెదరు. జంతువులలోకూడా తొలి పిల్లలన్నియు చచ్చును. అప్పుడు నీ సేవకులైన వీరందరు నా యొద్దకు వచ్చి నాకు నమస్కారముచేసి నీవును నిన్ను ఆశ్రయించిన ఈ ప్రజలందరును బయటకి వెళ్ళుడి అని చెప్పుదురు అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు" అని చెప్పి ఫరో యొద్దనుండి కోపముతో వెళ్లిపోయారు. ఆ తెగులు నుండి తప్పించుకొనుటకు ఇశ్రాయేలీయులు దేవుడు చెప్పిన ఆజ్ఞలను అనుసరించవలసియున్నది. దేవుని మాటలు వినిన ప్రతిఒక్కరు ప్రాణములతో ఉంటారు.

**దేవుడు ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ఆజ్ఞలు**:

* ఆ నెల పదవ దినమున ఇశ్రాయేలీయులు తమ తమ కుటుంబముల లెక్కచొప్పున ప్రతి ఇంటికి ఒక గొర్రెపిల్లనైనను, ఒక మేక పిల్లనైనను తీసుకోవాలి (నిర్గమ.12:3)
* ఆ నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు ఆ గొర్రె పిల్లను చంపాలి( నిర్గమ. 12: 7)
* గొర్రెపిల్ల రక్తము కొంచెము తీసి ఇండ్ల ద్వారబంధపు రెండు నిలువు కమ్ముల మీదను, పై కమ్మి మీదను చల్లాలి (నిర్గమ. 12:7)
* ఆ రాత్రి అగ్నిచేత కాల్చబడిన మాంసమును, పొంగని రొట్టెలను తినాలి. చేదు కూరలతో దానిని తినాలి (నిర్గమ.12:8)
* నడుము కట్టుకొని చెప్పులు తొడుక్కుని కర్రలు పట్టుకుని త్వరపడుచు దానిని తినాలి (నిర్గమ. 12:11)

పైన వివరించిన ఆజ్ఞలు ఇశ్రాయేలీయులకు అర్థం కాకపోయినప్పటికీ వారు దేవుని మాటలకు విధేయత చూపాలి.

వారు దేవుని మాటలను విశ్వసించి ఆహారం సిద్ధపరచుకుని, ప్రయాణం కొనసాగించుటకు సిద్ధపడసాగారు.

**సిద్ధపాటు**: దేవుడు చివరి తెగులు పంపుటకు ముందు ఇశ్రాయేలీయులకు సిద్ధ పడటానికి ఎక్కువ సమయం లేదు. ప్రయాణములో తమకు అవసరమైన వాటిని తీసుకుని వెళ్లాలి. బట్టలు, వంట సామానులు తమ గాడిదల మీద వేసి ఉంటారు. ఐగుప్తీయుల దగ్గరనుండి వెండి నగలను, బంగారు నగలను,మంచి బట్టలను తీసికొనుమని దేవుడు ఇశ్రాయేలీయులకు సెలవిచ్చాడు. వారు చేసిన కఠినమైన దాసత్వానికి వారు ఐగుప్తీయులను దోచుకోవడం సరియైనదే. దేవుడు అబ్రాహాముతో ముందుగానే ఇశ్రాయేలీయులను గూర్చి - "మీరు ఎవరికి దాసులగుదురో ఆ జనమునకు నేనే తీ ర్పుతీర్చెదను. తరువాత వారు మిక్కిలి ఆస్తితో బయలుదేరి వచ్చెదరు" అని చెప్పాడు (ఆది. 15:14).

**పస్కా పండుగ లేదా పులియని రొట్టెల పండుగ**: చివరకు ఆ దినము సాయంకాలము రానేవచ్చింది. ఇశ్రాయేలీయులు కుంచెను రక్తములో ముంచి ద్వారబంధపు పై కమ్మీ మీదను రెండు నిలువు కమ్ములకును తాకించాలి. వారు మంచి వస్త్రములు ధరించుకొని బయలుదేరుటకు సిద్ధంగా ఉన్నారు ఇవన్నియు వారు దేవుడు ఆజ్ఞాపించిన విధముగానే చేశారు.

ఉదయం వరకు ఎవరూ ఇంటి ద్వారం నుంచి బయటకురాకూడదు అని మోషే ఇశ్రాయేలీయులకు చెప్పాడు. ప్రభువు ఐగుప్తీయు లను హతము చేయుటకు దేశ సంచారము చేయుచు ద్వారబంధపు కమ్మీలమీదను, రెండు నిలువు కమ్ములమీదను ఉన్న రక్తమును చూచి ఆ తలుపును దాటిపోవును కనుక ఆ ఇంటిలో మరణం సంభవించదు అని వారికి వివరించాడు. ద్వారబంధం మీద రక్తం లేని ఇంటిలో జ్యేష్ఠ కుమారుడు మరణిస్తాడు ఎంత భయంకరం! కానీ ఎవరి పొరపాటు వలన ఆ విధంగా జరగబోతుంది? ఫరో చేసిన పొరపాటువలననే కదా! ఫరో దేవునికి విధేయత చూపితే ఐగుప్తు మీదకు తెగుళ్లు వచ్చేవి కావు. అతడిని హెచ్చరించినప్పటికీ పట్టించుకొనలేదు. ఫరో చెడుతనము వలననే ఐగుప్తులో ప్రతికుటుంబములో జ్యేష్ఠ కుమారుడు మరణించవలసివచ్చింది. ఇశ్రాయేలీయుల ద్వారబంధపు కమ్ములపై రక్తముచూచి ప్రభువు వారిని సంహరించకుండా విడిచిపెట్టాడు. దేవుడు ఇశ్రాయేలీయులతో - "మీరున్న ఇండ్ల మీద ఆ రక్తము మీకు గుర్తుగా ఉండును. నేను ఆ రక్తమును చూచి మిమ్మును నశింప చేయక దాటిపోయెదను" అని వాగ్దానం చేశాడు (నిర్గమ. 12:13). అందుకే దానిని పస్కాఅనగా దాటి పోవుట అని పిలుస్తారు. దేవుడు ఇశ్రాయేలీయులను చంపకుండా దాటి పోయాడు కనుక పస్కాదినము అని అంటారు. ఇశ్రాయేలీయులలో ప్రతి ఒక్కరూ ప్రభువు మాటలకు విధేయత చెప్పినందువలన వారిలో ఏ ఒక్కరు కూడా మరణించలేదు. ద్వార బంధపు కమ్ముల మీద పూయబడిన రక్తము వారిని క్షేమంగా ఉంచింది.

**ఫరో విడిచిపెట్టుట**: ఐగుప్తీయులుకు ఆరోజు రాత్రి ఎంత భయంకరమైనది! ఆ రోజు అర్ధరాత్రి సింహాసనం మీద కూర్చున్న ఫరో మొదలుకొని చెరసాలలో ఉన్న ఖైదీ యొక్క తొలిపిల్లవరకు ఐగుప్తు దేశములో తొలి పిల్లలు అందరూ చనిపోయారు. ఫరో జ్యేష్ఠ కుమారుడు కూడా చనిపోయాడు. ఫరో, అతని సేవకులు చూచినప్పుడు శవము లేని ఇల్లు ఒక్కటి కూడా ఐగుప్తులో కనబడలేదు. అందువలన ఐగుప్తు దేశములో మహా దుఃఖం కలిగింది. అప్పుడు ఫరో ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి పంపివేయాలి అనుకున్నాడు. ఆ రాత్రివేళ ఫరో మోషే అహరోనులను పిలిపించి వారితో - "మీరును ఇశ్రాయేలీయులును లేచి నా ప్రజల మధ్య నుండి బయలువెళ్ళుడి. మీరు చెప్పినట్లు పోయి మీ దేవుని సేవించుడి మీరు చెప్పినట్లు మీ మందలను, మీ పశువులను తీసుకొనిపొవుడి నన్ను దీవించుడి" అని చెప్పాడు. ఐగుప్తీయులు తమ దేశములోనుండి ఇశ్రాయేలీయులను పంపుటకు త్వరపడి వారిని బలవంతము చేశారు కనుక ఇశ్రాయేలీయులు తమ పిండి ముద్దను తీసుకొని అది పులియక మునుపే పిండి పిసుకు తొట్లలో దానిని మూటకట్టుకుని తన భుజముల మీద పెట్టుకుని బయలుదేరారు. ఇశ్రాయేలీయులు మోషే చెప్పినట్లు ఐగుప్తీయుల దగ్గరనుండి వెండి బంగారు నగలను వస్త్రములను అడిగి తీసుకుని వారిని దోచుకున్నారు. ఫరో మనస్సు మారకముందే వారు ఐగుప్తు విడిచి పెట్టారు. ఐగుప్తులో కఠినదాస్యములో కూడా తమతో ఉండి అక్కడ నుండి విడిపించిన దేవునికి వారు ఎంతగానో కృతజ్ఞతలు చెల్లించి ఉంటారు.


**సందేశము**: ఫరో చేతి నుండి తన మహాశక్తి తో దేవుడు ఇశ్రాయేలీయులను విడిపించిన విషయాన్ని ఈరోజు చూశాము. ఐగుప్తులో జ్యేష్ఠ సంతానమును చంపుట దేవునికి సంతోషము కలిగించే విషయం కాదు. కాని ముందు పంపిన తొమ్మిది తెగుళ్లు ఫరోలో ఎటువంటి మార్పు కలిగించలేదు. మరణం అనే తెగులు దేవుడు పంపిన తరువాత ఫరో ఇశ్రాయేలీయులను త్వరపడి పంపివేశాడు. ఫరో దుష్టత్వము, కఠిన హృదయం కలవాడు కనుక దేవుడు అతనికి తీర్పు

తీర్చవలసి వచ్చింది. యోసేపు కుటుంబము అనేక సంవత్సరములు ఐగుప్తులో నివసించిన తరువాత వారు ఇప్పుడు కనాను దేశము వెళ్ళుటకు బయలుదేరారు. దేవునికి విధేయులైనందున ఇశ్రాయేలీయులు మరణం అనే తెగులు నుండి రక్షింపబడ్డారు. ద్వారబంధపు కమ్ములమీద రక్తమును చూచి దేవుడు వారిని సంహరించకుండా దాటిపోయాడు.

**అన్వయింపు**: దేవుడు చెప్పిన మాటలు ఇశ్రాయేలీయులు ఖచ్చితంగా పాటించారు. మరణము నుండి తప్పించడానికి ఇశ్రాయేలీయులు గొఱ్రెపిల్ల రక్తాన్ని వారి ద్వారబంధం కమ్ములమీద పూయవలసివచ్చింది. యేసు దేవుని గొఱ్రెపిల్లగా ఈ లోకములోనికి వచ్చాడు. ఆయన సిలువపై తన రక్తము చిందించుట ద్వారా పాపులకు రక్షణ దయచేశాడు (యోహాను1:29;1కొరింథీ.5:7). నిత్య నరకం నుండి తప్పిం చుకొని రక్షింపబడుటకు దేవుని ఆజ్ఞలను మనము నెరవేర్చాలి. ఆయనకు విధేయత చూపాలి. మన పాపములు క్షమించమని దేవుని అడగాలి. ఆయన చిందించిన రక్తము మనలను ర క్షింపగలదు అని విశ్వసించాలి. యేసు రక్తము ద్వారా పాపవిమోచన కలుగుతుంది అని మనము విశ్వసించిన యెడల దేవుడు మన పాపములను క్షమించి, మనము మరణించినప్పుడు మనకు ఎటువంటి శిక్షను విధించడు. మనము నిత్యజీవము లోనికి నడిపించబడతాము. మనము దేవుని ప్రేమించి ఆయనను వెంబడించు వారుగా ఉంటాము.


**కంఠతవాక్యము**: "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురు" అని చెప్పాడు అ.కా. 16 31.

# పస్కా పండుగ




సంహార దూత దాటి వెళ్ళినప్పుడు వారి ఇంటి ద్వార బంధపు కమ్మీలపై రక్తం చల్లినవారు సురక్షితంగా ఉన్నారు. నిర్గమ 11,12

# పస్కా పండుగ



సంహార దూత దాటి వెళ్ళినప్పుడు వారి ఇంటి ద్వార బంధపు కమ్మీలపై రక్తం చల్లినవారు సురక్షితంగా ఉన్నారు. నిర్గమ 11,12



# పస్కా పండుగ

తలుపును కత్తిరించి ఇంటి ద్వార బంధపు నిలువు
కమ్మికి అతికించండి. అలాగే, రక్తాన్ని
సూచించడానికి ఇంటి ద్వార బంధపు కమ్మిలకు
ఎరుపు రంగు పూయండి.